

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 17 నవంబరు 2025 పేజీలు 8


# క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

## భవిష్యత్తులో వనపర్తి నుంచి ఒలంపిక్స్‌లో ఆడేందుకు విద్యార్థులను తీర్చిదిద్దాలి: రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి





**సూర్య, వనపర్తి ప్రతినిధి :** క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని..భవిష్యత్తులో వనపర్తి నియోజకవర్గం నుంచి ఒలంపిక్స్ లో ఆడేందుకు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు.డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.చిట్యాల మహాత్మ జ్యోతిబాపూలే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో అండర్- 14 ,అండర్ -17 స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముందుగా విద్యార్థుల చేత గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం ఒక విద్యకే ప్రాముఖ్యం కాకుండా ఆటలకు ప్రాముఖ్యం గల నియోజకవర్గమని అన్నారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని,కూటమికి కుంగిపోకుండా మరింత శ్రమించి గెలుపు దిశగా అడుగులు వేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభవంతులైన క్రీడాకారులను వెలుగులోకి రావడానికి మంచి వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.క్రీడాకారులు దృఢంగా,శక్తివంతంగా ఉండాలంటే పౌష్టికాహారం చాలా ముఖ్యమని ఆ విధంగా ఉండేందుకు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచి క్రీడాకారులు దృఢంగా శక్తివంతంగా ఉండటానికి కృషి చేసిందని తెలిపారు.క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.భవిష్యత్తులో వనపర్తి నియోజకవర్గం నుంచి ఒలంపిక్స్ లో ఆడే%శీ%దుకు విద్యార్థులను తీర్చిదిద్దాలని వ్యాయామ ఉపాధ్యాయులకు విజ్ఞపించారు.చిన్నారి రుద్రాణి కూచిపూడి నృత్యం ఆన్లైన్లో చూసి నేర్చుకొని చాలా చక్కగా చేసిందని భవిష్యత్తులో మంచి కూచిపూడి కళాకారుని కావాలని ఆశీర్వదించారు.కార్యక్రమంలో వనపర్తిపట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# జడ్చర్ల ప్రెస్ క్లబ్ కార్యాలయ ప్రారంభం

## జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉంటా



**జడ్చర్ల, సూర్య న్యూస్ :** జడ్చర్ల పట్టణంలో ఆదివారం లయన్స్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ పత్రికాస్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సంక్షేమం పట్ల తన ప్రభుత్వం, తన వ్యక్తిగత ధృఢసంకల్పాన్ని స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్‌కు శాశ్వత భవన నిర్మాణం అవసరాన్ని ప్రస్తావించిన ఎమ్మెల్యే, ముందుగా స్థలం ఖరారు చేస్తే భవన నిర్మాణాన్ని వేగవంతంగా ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ కేంద్రంలో నిర్మించబోయే ఆ భవనం ప్రతి జర్నలిస్టుకు, ప్రతీ మీడియా సంస్థకు అనుకూలంగా, ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దుతామని మరోసారి భరోసానిచ్చారు. అంతకుముందు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వి. కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టుల ఆరోగ్య సహాయానికి ఎమ్మెల్యే ప్రకటించిన మాట ప్రకారం జర్నలిస్టు సురేందర్ కంటి శస్త్రచికిత్స కోసం రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టు కుటుంబాలకు, మీడియా కార్మికుల సమస్యలపై భవిష్యత్తులోనూ అండగా నిలవాలని కోరారు. జాతీయ పత్రికాస్వేచ్ఛ దినోత్సవం, జడ్చర్ల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి డా. లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ హాజరై కార్యాలయం ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమని, భవిష్యత్తులో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని శుభకార్యాలు జరగాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సుల్తాన్, ఉపాధ్యక్షుడు శేఖర్ తెలుగు, సంయుక్త కార్యదర్శి మల్లేష్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, సంతోషీ కిరణ్మయి, సీనియర్ జర్నలిస్టులు, మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్లు చైతన్య చౌహన్, ఉమాదేవి, రమేష్, జ్యోతి, లత, చైతన్యతో పాటు సగర సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్ చందర్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, ఎంఈఓ మంజులాదేవి, పిట్టల మురళి, నిత్యానందం, బుక్క వెంకటేశం, అల్వాల్ రెడ్డి, కాల్వ రాంరెడ్డి, నడిమింటి శ్రీనివాసులు, యంబి బాలకృష్ణ, తొలిముడా డైరెక్టర్ శ్రీకాంత్, ఇమ్ము, లక్ష్మీ శంకర్ నాయక్, జగదీశ్వర్ రెడ్డి,గిరి ప్రసాద్, కృష్ణారావు, ఎం రఘు, ఎస్ రాఘవేందర్ తదితరులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేశారు.

# ఆలిండియా కరాటే చాంపియన్ షిప్ లో కింగ్ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ



**పాలమూరు సూర్య న్యూస్:** హైదరాబాద్ లో ఆదివారం జరిగిన ప్రెసిడెంట్ కప్ ఆలిండియా ఓపెన్ కరాటే చాంపియన్షిప్ లో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటే డూ ఇండియా విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్ జహంగీర్ పాష ఖాద్రీ తెలిపారు. ఈ పోటీల్లో సాబేర్ పాష (బ్రౌన్ చెల్లు) బంగారు పతకం, హఫ్స బేగం బంగారు పతకం, ఆయేషా బేగం బంగారు పతకం, సయ్యద్ జల్ఫికర్ (ఆరెంజ్ బెట్లు) బంగారు పతకం, మహ్మద్ ఖాసీం (ఎల్లో బెల్లు) బంగారు పతకం ఎండి.బిలాల్ (ఆరెంజ్ బెల్టు) బంగారు పతకం, మహ్మద్ అబు బకర్ (వైట్ బెల్ట్) బంగారు పతకం, ఖాజా అజీజ్ అహ్మద్ ( బ్లూ బెల్ట్) రజత పతకం , ఖాజా అజీజ్ అహ్మద్ ( బ్లూ బెల్టు) రజత పతకం గుల్ ఫిషా (ఆరెంజ్ బెల్టు ) రజత పతకాలు పొందినట్లు తెలిపారు. ఈ విద్యార్థులు గత కొన్నేళ్ల నుంచి జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ రోడ్ స్కూల్ ఆవరణలో తన వద్ద ప్రత్యేక కరాటే శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పతకాలు సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హీరో సుమన్ ఇతర కలాటే మాస్టర్లు పాల్గొన్నారు.

## రాచూర్ గ్రామ సమీపంలో అనుమానాస్పదంగా యువకుడి మృతి..





**వెల్దండ. సూర్య న్యూస్ :** వ్యవసాయ పనుల నిమిత్తం బయటకు వెళ్ళిన యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాచూరు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే. గ్రామానికి చెందిన కొంగళ్ల శివ . అను యువకుడు శనివారం వ్యక్తిగత పని నిమిత్తం కల్వకుర్తి కి వెళ్ళాడు. ఈ క్రమంలో రాత్రి వరకు శివ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది వెదికారు. ఆదివారం ఉదయం ఒంటిపై గాయాలతో శివ వ్యవసాయ పొలంలో మృతి చెంది కనిపించాడు. విషయం తెలుసుకున్న సీఐ విష్ణువర్ధన్ రెడ్డి. ఎస్ఐ. కురుమూర్తి లు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. శివ మృత దేహం పొలం లోని విద్యుత్ స్టాటర్ వద్ద ఉండడంతో విద్యుత్ షాక్ తో చనిపోయాడా లేక ఎవరైనా చంపి ఉంటారా అన్న కోణంలో విచారణ జరిపారు. దర్యాప్తులో భాగంగా క్లూస్ టీమ్, డాగ్ స్క్వార్డ్ లను రప్పించారు. అనంతరం మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య మౌనిక ఉన్నారు.

## సింగారం బిమక్తల్ రోడ్డు ను పాలకులు పట్టించుకోండి బి కే ఎస్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** అధ్వాన్నంగా తయారు అయిన మక్తల్ నుంచి సింగారం క్రాస్ రోడ్డు ను పాలకులు పట్టించుకోనీ మరమ్మతులు చేయాలని బికే ఎస్ నాయకులు ఒక ప్రకటనలో కోరారు. మక్తల్ పట్టణం నుండి నారాయణపేట జిల్లా కేంద్రానికి వెళ్లే 30 కిలోమీటర్ల రహదారి అత్యంత అద్వానంగా తయారయిందన్నారు. 60 కిలోమీటర్ల ఉన్న పాలమూరు కి తొందరగా చేరుకుంటాం కానీ 30 కిలోమీటర్ల ఉన్న నారాయణపేటకు తొందరగా చేరుకోలేమంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చునని అన్నారు. మరీ ముఖ్యంగా మక్తల్ పట్టణంలోని ఎస్బిఐ రోడ్డులో పరిస్థితి దారుణంగా తయారైందన్నారు. ఇంత దారుణం అంటే ప్రతి రెండు రోజులకొక భారీ వాహనం రోడ్డుపై గుంతలలో చిక్కుకుంటుందని తెలిపారు. మరో 15 రోజుల్లో మక్తల్ జాతర ప్రారంభమవుతుందనీ ,ఈ జాతరకు వివిధ గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివస్తారను . ట్రాక్టర్లు, ఎడ్లబండ్లపై వచ్చే భక్తులకు ఈ రోడ్డులో కుదుపులను, అవస్థలు పడాల్సి వస్తుందనీ పేర్కొన్నారు. ప్రయాణాన్ని వీలైనంత నెమ్మదిగా సాగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని బీకే ఎస్ జోనల్ కార్యదర్శి వెంకోబా కోరారు.

## కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు




**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని బుద్దారం జడ్పిహెచ్ఎస్ పాఠశాల మైదానంలో కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు మాస్టర్ రాగిరి సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ పరీక్షల్లో 66 మంది విద్యార్థులు పాల్గొనగా 28 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు ఎల్లో బెల్ట్ విభాగంలో యోగేష్ అక్షయ్ సాయి ఆరెంజ్ విభాగంలో జై బాబు గ్రీన్ బెల్ట్ విభాగంలో చైత్ర నిత్య మనోజ్ హుస్సేన్ వెంకటేష్ జై బాబు మణికంఠ వరుణ్ శ్రావ్యా బ్లూ బెల్ట్ విభాగంలో హర్షిత పర్పుల్ బెల్ట్ విభాగంలో వెన్నెల ఎల్లో బెల్ట్ విభాగంలో సుశాంత్ జశ్విత్ సౌమ్యశ్రీ సారిక జయ భారతి సామ్రాట్ భవిష్ మహన్స్ భరత్ జోషిక్ రామ్ ఉమేష్ ఠాగూర్ ప్రతిభ కనబరిచారు ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ కుమార్ హాజరై విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ నిఖిల్ యాదవ్ పవన్ తదితరులు ఉన్నారు.

## పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



**నారాయణ జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట పట్టణం తో పాటు మండలంలోని కోటకొండ, పెద్ద జెట్రాం గ్రామలలో వివిధ శుభకార్యాలలో బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ ,బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,జికే నర్సిములు కెంచే శ్రీనివాస్ నందు నామాజీ శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు కార్యకర్తలందరితో కలిసి పాల్గొన్నరు.

## సాతాపూర్‌లో వివాహ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులు శివ రాజేశ్వరరావు. ప్రపంచానికే ఆదర్శం భారతదేశ సాంస్కృతి సాంప్రదాయాలు. శివ రాజేశ్వరరావు.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో శోభాయమానంగా రాము సంధ్యల వివాహ మహోత్సవం జరిగింది. బోయ మిద్దె కృష్ణయ్య నాగమ్మ దంపతుల ఆహ్వానం మేరకు గ్రామ నాయకులు, యువ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను ఆహ్లాదభరితంగా మార్చేశారు. వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ యువనేత శివరాజేశ్వరరావు నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ ప్రేమ, పరస్పర గౌరవంతో నీడిలా సాగిపోవాలని ఆశీర్వచనాలు తెలిపారు. అనంతరం వారు వివే అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి భారత సంస్కృతి సాంప్రదాయాలు, వివాహ, కుటుంబ బంధాలు ఆదర్శమన్నారు. కాంగ్రెస్ నాయకుల హాజరుతో హాజరుతో వేడుక కు మరింత విశిష్టత సంతరించుకుంది. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కోల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్, పోగు శ్రీను తదితరులు పాల్గొని వధూవరుల కుటుంబ సభ్యులను అభినందించారు. గ్రామ ప్రజలు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాలతో వేడుకను రంగరించారు. సంస్కృతి సంప్రదాయాల నడుమ సాగిన ఈ వివాహం గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది.

## సీనియర్ ఆర్ ఎస్ ఎస్ కార్యకర్త కుర్మన్నాను కలిసిన అబ్దుల్లా సిద్ధికి మిత్ర బృందం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** అమెరికన్ సిటీజన్ లో స్థిరపడ్డ డాక్టర్ హాదీ అహ్మద్ అబ్దుల్లా సిద్ధికి తన మిత్రుడు సరఫరాస్ అన్సారి తో కలిసి ఆదివారం సీనియర్ మోస్ట్ ఆర్ఎస్ఎస్ కార్యకర్త కురుమన్న ను ఆయన స్వగృహంలో కలిసి సన్మానించి, అనంతరం ఆశీర్వాదాలు తీసుకున్నారనీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు డాక్టర్ అబ్దుల్లా సిద్ధికి జమాతే ఇస్లామి హింద్ తరఫున ఎమర్జెన్సీలో అరెస్ట్ అయినప్పుడు కురుమన్న తో కలిసి ముషీరాబాద్ సెంట్రల్ జైల్లో ఉన్న అనుభవాలను నెమరు వేసుకున్నారు. కురుమన్న కుమారుడైన రఘువీర్ యాదవ్ తో కలిసి 1981-83 సంవత్సరాల మధ్య నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలిసి చదువుకున్న విషయాన్ని కూడా తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఇంటికి వచ్చిన తన అమెరికన్ సెటిల్ మిత్రుడు అయిన డాక్టర్ హాది సిద్ధికి ను వారితో కలిసి వచ్చిన సీనియర్ నాయకుడు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీ సర్ఫరాజ్ అన్సారీలకు శాలువాలతో సన్మానించి మిఠాయిలు తినిపించారు.

## చదువుతూనే ఉజ్వల భవిష్యత్తు - ఎస్సీ డిడి సునీత






**పాలమూరు సూర్య న్యూస్:** శ్రద్ధగా చదువు కోవడం వల్లనే ఉత్తమ భవిష్యత్తు ఉంటుందని షెడ్యూల్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి సునీత అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ ర్ పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర కళాశాల వసతిగృహ లు (ఏ,బీ ) విద్యార్థులకు ఎంవీఎస్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వనభోజనాల కార్యక్రమంలో ఏ ఎస్ డబ్ల్యూ ఓ సుదర్శన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ విద్యార్థులు చదువుకునేందుకు వసతిగృహలు ఏర్పాటు చేసిందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువుల్లో రాణించాలన్నారు. చదువుతోపాటు ఆటపాటల్లోనూ రాణించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అభినందించారు. కార్యక్రమంలో సంక్షేమ వసతి గృహ అధికారులు డాక్టర్ పి. కృష్ణమోహన్, రవికుమార్ పాల్గొన్నారు. ఏ, బీ వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకలో నృత్యం చేసిన మాజీ మంత్రి,మాజీ ఎంపీ





**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామ తూక్యతండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు రామచందర్ నాయక్ కూతురి వివాహానికి మాజీ మంత్రి,బిఆర్ఎస్ జిల్లా అ ద.్య క్షు ల ు డా. లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డిలు ఆదివారం హాజరైనారు. ఆ వివాహానికి వచ్చిన మహిళలు'గులాబీల జెండలే రామక్క పాటకు'నృత్యాలు చేస్తున్నారు. అదే సమయానికి మాజీ మంత్రి మాజీ ఎంపీ రావడంతో మహిళలంతా కేరింతలు కొడుతూ..వారికి ఆహ్వానం పలికి తమతో పాటు నృత్యం చేయవలసిందిగా విన్నవించుకున్నారు. అక్కడున్న మహిళల కోరిక మేరకు మాజీమంత్రి లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డిలు మహిళలతోపాటు నృత్యం చేశారు. దీంతో నృత్యం చేస్తున్న మహిళల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి,మాజీ ఎంపీలు, మండల కేంద్రంలోని శ్రీకృష్ణ ట్రేడర్స్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొని,తదనంతరం మండల పరిధిలోని పోమాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్మోహన్ గౌడ్ మనుమరాలు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. మాజీ మంత్రి,మాజీ ఎంపీల వెంట మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ మాడేమోని నర్సింహులు, మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి, నాగిరెడ్డి, మాజీ ఎంపీపీలు అనంతయ్య, శ్రీనయ్య, ప్రతాప్, మాజీ ఏఎంసీ చైర్మన్ మెండే లక్ష్మయ్య, మాజీ సర్పంచులు గోపాల్ గౌడ్,లోకిరేవు సత్యం,ఇప్పటూరు అబ్దుల్లా,కారుకొండ యాదయ్య,రుద్రారం కృష్ణయ్య గౌడ్, యన్మన్ గండ్ల హన్మంతు,సంజీవరెడ్డి,మెండే శ్రీను,హన్మంతు నాయక్,తిరుపతయ్య తదితరులున్నారు.

## తెల్కపల్లికి పున : ప్రారంభమైన ఆర్టీసీ బస్సులు..

**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి నుండి రఘుపతిపేట మీదుగా తెలకపల్లికి ఆర్టీసీ బస్సులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రఘుపతి పేట దుందుభి వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఆర్టీసీ అధికారులు కల్వకుర్తి నుండి తెలకపల్లి వెళ్ళే బస్సులు నిలిపివేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో కల్వకుర్తి ఆర్టిసి డిపో మేనేజర్ సుభాషిని రఘుపతి పేట లోని దుందుభి వాగులో ఇటీవల రహదరిని పరిశీలించారు. బస్సులు వెళ్ళుటకు ఏలాంటి ఇబ్బందులు లేకపోవడంతో తెలకపల్లికి బస్సులను పున:ప్రారంభించినట్లు డిఎం సుభాషిని తెలిపారు. బస్సులు ఆయా గ్రామాలకు రావడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

## స్ర్కూటీ ఆటో డి ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండలం కత్తెపల్లి గ్రామానికి చెందిన బాలస్వామి కూతుర్లు మహేశ్వరి (20), నందిని (25) ఇద్దరూ ఆత్మకూరు వైపు వస్తుండగా మార్గమధ్యలో ఆత్మకూరు నుండి కతే పల్లి వైపు వెళ్తున్న ఆటో ఢీ కొట్టినట్లు బాధితులు తెలిపారు. దారి గుండా వెళ్లేవారు గమనించి 108 వాహనం నందు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రతిమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఒకరిని జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇట్టి సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వివాహ శుభాకార్యల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి



**దరూర్ సూర్య న్యూస్ :** గద్వాల నియోజకవర్గం గద్వాల టౌన్ మరియు గద్వాల, ధరూర్, మల్డకల్ మండలంలో పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలు హాజరై నూతన వధూవరులను అక్షంతలు వేసి శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి మరియు మోహన్ రెడ్డి ఎమ్మెల్యే తనయుడు వెంటనే పిఏసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, గోపి,ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు నవీన్ రెడ్డి , వెంకట్ రాములు, శివరాం రెడ్డి, ఎల్లప్ప,ధర్మ నాయుడు, నాగార్జున్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన -బాసు హనుమంతు నాయుడు





**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** గట్టు మండలం పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో నరసింహులు నూతన గృహప్రవేశానికి హాజరై,వారు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని,వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, బాసు హనుమంతు నాయుడు ని వారు శాలువాతో ఘనంగా సత్కరించారు. వీరి వెంట, అల్లాపాడు ప్రతాప్, వీరేష్, మద్దిలేటి, శేఖర్, తిమ్మప్ప గౌడ్, డ్యామ్ శీను, గొనుపాడు రాము, అంజి, నరసింహులు, చిన్న యాదవ్, నరసింహులు, కృష్ణ, రవి, మరియు తదితరులు ఉన్నారు.

## ముంబాయి విహార యాత్రలో మండల నాయకులు



**దామర గిద్ద సూర్య న్యూస్ :** మండల ముదిరాజ్ సంఘం నాయకులు ఆదివారం మహా రాష్ట్ర లోని ముంబాయి లో పలు ఆలయాలను సందర్శించారు. కార్తీక మాసం కావడంతో భక్తి శ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల ముదిరాజ్ అధ్యక్షుడు మొగులప్ప ,యాదవ సంఘం నాయకులు రాములు యాదవ్, పిడెం పల్లి మాజీ సర్పంచ్ వీరప్ప, కందేన్ పల్లి మాజీ ఎంపిటిసి అంజి ,బాపన్ పల్లి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### -బీసీ జాగృతి ఆధ్వర్యంలో ధర్నా



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** ఆర్ కృష్ణయ్య, బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుపల్లి కృష్ణ యాదవ్ ఆదేశాల ప్రకారం బీసీ జాగృతి సేన, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య అధ్యక్షతన పట్టణంలోని మున్సిపల్ పార్క్ దగ్గర నిర్వహించిన సామాజిక న్యాయధర్మదీక్ష కార్యక్రమంలో ముందుగా కీర్తి శేషులు ప్రజాకవి అందెశ్రీ గారికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ముఖ్యఅతిథిగా బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల లో, విద్య, ఉద్యోగాలలో చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ ఇచ్చుకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని లేకుంటే బీసీ ఉద్యమాన్ని మరింత ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించాడు. ఈ కార్యక్రమానికి మద్దతుగా మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్, మాట్లాడుతూ బీసీల ఉద్యమం తెలంగాణ ఉద్యమం ల సాగాలని అప్పుడే బీసీ 42 శాతం రిజర్వేషన్ అమలవుతుంది అని అన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు గోపాల్ యాదవ్, తెలంగాణ ఉద్యమకారుడు మడివల్ల కృష్ణయ్య, సిపిఎం డివిజన్ కార్యదర్శి వెంకటరామిరెడ్డి, సీపీఎం మాస్ లైన్ కాశీనాథు, పౌర హక్కుల సంఘం న్యాయవాది కాళేశ్వరం సిఐటియు కార్యదర్శి బలరాం , టిడిపి నాయకులు సోబి మదర్ హుస్సేన్, నజీర్, బీసీ జాగృతి సేన నారాయణపేట నాని పేట నియోజవర్గం అధ్యక్షులు గణేష్ ,మద్దూరు మండల అద్యక్షులు వెంకటప్ప , బీసీ విద్యార్థి సంఘాలు ,బీసీ సంఘాల నాయకులు కురువ మనోజ్ , పవన్, రాములు, వినోద్,శ్రీనివాస్ ,వెంకటేష్, అనిల్,నర్సింలు, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు. దీక్ష విరమణ దామోదర్,రఫీ తో దీక్ష ముగించారు.

# రెడ్ల కార్తీకమాస వన భోజన కార్యక్రమంలో - బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** గద్వాల పట్టణంలోని నది అగ్రహారం సమీపంలో రెడ్ల కార్తీకమాస వన భోజన కార్యక్రమంలో లో పాల్గొన్న బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి. ఈ సందర్భంగా బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ రెడ్ల లో ఉన్న పేద రెడ్లను గుర్తించి ఆదుకోవాలని అన్నారు. పది మందికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాలలో కూడా పేద వాళ్ళు ఉన్నారని గుర్తించి వారికి ఈ డబ్ల్యూ ఎస్ ద్వారా 10 % రిజర్వేషన్ తీసుకు వచ్చిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దీ అన్నారు. ఐక్యమత్యంగా ఉండి అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి ,మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు బాలేశ్వర్ రెడ్డి, అశోక్ రెడ్డి కోట్ల వీరేశ్ రెడ్డి,గీత రెడ్డి,మరియు తపస్ శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.





# మత్స్యకారుల రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం చేయండి

**మాగనూర్ సూర్య న్యూస్ :** మత్స్యవృత్తి రక్షణ – ఉపాధి, సామాజిక భద్రత సాధనకై నవంబర్ 25న కరీంనగర్ లో జరిగే మత్స్యకారుల రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం చేయలని ఆదివారం నారాయణపేట జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ పుంజనూర్ ఆంజనేయులు పిలుపు నిచ్చారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో నవంబర్ 25 26,27 తేదీన జరగబోయే తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం 4వ మహాసభలను విజయవంతం చేయాలని ఆదివారం మాగనూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ , సభ్యులు మాట్లాడుతూ మత్స్య వృత్తి రక్షణ మత్స్యకారుల సంక్షేమం సామాజిక భద్రతకై వచ్చే బడ్జెట్లో రూ/- 5000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. నవంబర్ 25 తేదిన వేలాది మంది మత్స్యకారులతో గీత భవన్ చౌరస్తా నుండి రెవిన్యూ గార్డెన్ వరకు మత్స్యకారుల మహా ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి 500 మంది ప్రతినిధులు హాజరవుతారు. మొదటి రోజు నవంబర్ 25న మత్స్యకారుల మహా ప్రదర్శన ర్యాలీ బహిరంగ సభ ఉంటుందని నారాయణపేట జిల్లాలో ఉన్న మత్స్య కారులు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయన కోరారు. తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం గత 25 సం.రాల సుదీర్ఘ పోరాటాల అనుభవాలు, చరిత్ర కలిగిన సంఘం, ఉమ్మడి రాష్ట్రంలో నుండే మత్యకారుల సమస్యలపై అనేక రాజీలేని పోరాటాలను నిర్వహించిందన్నారు. మత్స్యకారులకు 6 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో, ప్రతి మత్స్య సహకారం సొసైటీ భవన నిర్మాణానికి ప్రభుత్వం 20 లక్షల రూపాయలు మంజూరు చేయాలీ, ప్రతి సొసైటీ కి 20 లక్షల రుణ సౌకర్యం కల్పించాలి, మండల కేంద్రంలో అధునాతన చీపుల మార్కెట్ ఏర్పాటు చేయాలి, చేపలకు మద్దతు ధర కల్పించాలి, నాణ్యమైన ఉచిత చెప పిల్లలు ఇవ్వాలని గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలను మత్స్యశాఖ పరిధిలోనికి తేవాలని, ప్రతి మత్స్యకారుడికి ద్విచక్ర వాహనాలు, మొబైల్ మార్కెటింగ్ వాహనాలు ఇవ్వాలని ,అధికంగా పెంచిన చెరువులు కుంటలు లీజులను తగ్గించాలని, కబ్జాలకు గురైన చెరువులను శాటిలైట్ ద్వారా సర్వే చేసి హద్దురాలను పాతాలని 50 సంవత్సరాలు నిండిన మత్స్య కార్మికునికి పింఛన్ అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స సహకార సంఘం కార్యదర్శి గడ్డం నరేష్ ,డైరెక్టర్లు వాకిటి శ్రీనివాసులు, వర్కర్ ఆంజనేయులు ,వర్కూర్ నరేష్, సీనియర్ నాయకులు భరత్ కుమార్ ,ఆదినారాయణ, ఉజ్జల్లి రాజు ,దండు శేఖరయ్యా ,కోల్పూర్ నర్సిములు, వాకిటి హనుమంతు ,పుంజనూరు మహాదేవ్ ,లంగటి వాబయ్య అంజప్ప తదితర మత్స్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బత్తుల మహేష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్ర బృందం

**మదనాపురం సూర్య :** మదనాపురం మండలం కొన్నూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ మండల నాయకులు బత్తుల మహేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా మిత్ర బృందం శాల్వాతో సన్మానించి కేక్ కట్ చేఇంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సూర్య పత్రిక జర్నలిస్ట్ రవీందర్ యాదవ్, ప్రేమ్ కుమార్ యాదవ్, వెంకటేష్ యాదవ్, బాలరాజ్ యాదవ్, మధ్యమోని రాము యాదవ్ పాల్గొన్నారు.



## బిసి రిజర్వేషన్ల కోసం రన్ ఫర్ సోషల్ జస్టిస్..




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని బీసీ జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం కల్వకుర్తిలో శివాజీ చౌక్ నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి జేఏసి నాయకులు మాట్లాడారు. బిసి రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదని నాయకులు పేర్కొన్నారు. రిజర్వేషన్ల సాధన ఉద్యమంలో బీసీలందరూ కదిలి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీ కి తీసుకెళ్లి రాష్ట్రపతి ని కలవాలని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని 42 శాతం రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్లో చేర్చి బిసిలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిసి జేఏసి నాయకులు ఆనంద్ కుమార్, సదానందం గౌడు, రాజేందర్ , రమేష్ బాబు, రమేష్ చారి, బానుచందర్, తాళ్ళ సురేష్ గౌడు, దామోదర్ గౌడ్, కృష్ణయ్య, సుధాకర్, రాజు, సురేందర్ గౌడు, బాబిదేవ్, సతీష్, సంతు యాదవ్, దారమోని గణేష్, శ్రీనివాస్, లింగం తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట సూర్య :** ఏదుల మండల పరిధిలోని చీరకపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త తల్లి నారమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పరామర్శించి ఓదార్చారు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడాల పర్వతాలు యూత్ ప్రెసిడెంట్ మల్లేష్ సురేష్ గౌడ్ రామచందర్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన కొండ్రెడ్డి పెంటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తుర్కపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు %డ% మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మూడువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీసీ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, దారమోని గణేష్,ఐలా శేఖర్ గౌడ్,వీరపాకుల నాగరాజు, మట్టా కృష్ణయ్య,కొంగళ తిరుపతి, పరిశరాములు, నరసింహ, మల్లేష్, నిరంజన్ తదితరులు ఉన్నారు.

## చేయూత ఆశ్రమంలో పెళ్లికి హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వనపర్తి మండలం చిట్యాల సమీపంలోని చేయూత అనాధాశ్రమంలో జరుగుతున్న వివాహ వేడుకలకు మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ పాల్గొని,నూతన వధూవరులు మాధవి-సందీప్ రెడ్డిలను ఆశీర్వదించారు.మాజీ మంత్రి వెంట బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# సొమ్ము ఒకరిది సోకొకరిది

### - బ్యాగులపై మోదీ పోటో పెట్టాలని డిమాండ్

### - బీజేపీ జిల్లా నాయకులు సోమ శేఖర్ గౌడ్,మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు





**కృష్ణ సూర్య న్యూస్ :** దేశవ్యాప్తంగా రేషన్ కార్డు కలిగిన ప్రతి పేద వారికి కేంద్ర ప్రభుత్వమే ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ మాత్రం సొమ్ము ఒకరిది సోకొకరిదిలా ప్రచారం చేస్తున్నారని బీజేపీ జిల్లా నాయకులు సోమ శేఖర్ గౌడ్,మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు ఆదివారం ఓ ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజుల కిందట సన్న బియ్యం ఉచిత ప్రజా పంపిణీ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ,నాయకులు రేషన్ కార్డుదారులకు ఉచితంగా బ్యాగుల పంపిణీ చేస్తు గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం కరోనా కష్టకాలం నుంచి సుమారు 11 సంవత్సరాల పాటు ఒక్కో మనిషికి 5 కేజీల చొప్పున ప్రజలందరికీ ఉచితంగా సన్నబియ్యం సరఫరా చేస్తున్న, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అదనపు ఒక్క కేజీ మాత్రమే యాడ్ చేసి రెండు నాలుకల ధోరణి వైఖరి ప్రదర్శిస్తూందని ఆరోపించారు. దీనికి తోడు ప్రస్తుతం ఉచిత బ్యాగుల పంపిణీలో నరేంద్ర మోదీ ఫోటో బదులుగా ఇందిరాగాంధీ, రేవంత్ రెడ్డి పోటోలు రేషన్ బ్యాగుల పై పెట్టడం సిగ్గు చేటన్నారు. ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు మూడు పూటలా అన్నం అందించాలనే సంకల్పంతో ఉచితంగా సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్న ఘనత మోదీ సర్కార్ దన్ని కొనియాడారు. సన్న బియ్యం ఉచిత ప్రజా పంపిణీ కార్యక్రమం ఓ బూటకం అని ధ్వజమెత్తారు. పోటోలు ఎవరివి పెట్టుకున్న, ఎవరు ఉచితంగా సన్నబియ్యం సరఫరా చేస్తున్నారో ప్రజలకు అని తెలుసని కాంగ్రెసోలు ద్వంద్వ ధోరణి వైఖరి మానుకోవాలని లెని పక్షంలో రాబోయే రోజుల్లో స్థానికలో బుద్ది చెబుతారని బీజేపీ జిల్లా నాయకులు,మాజీ అధ్యక్షులు హెచ్చరించారు.

# ఎద్దుల బండ్లతో నిరసన రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో





**రాజోలి సూర్య న్యూస్:** రాజోలి మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ఎద్దుల బండ్లతో ఇసుక రవణా చేయకుండా అడ్డుకున్నందుకు నిరసనగా రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. రాజోలి తుంగభద్ర నది నుండి అనేక ట్రాక్టర్లు, లారీలు, టిప్పర్లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నా అధికారులు పట్టించుకోరు కానీ ఎద్దుల బండ్లను నదిలోకి వెళ్లకుండా ఆపడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎద్దుల బండ్లతో ఇసుక రవాణా చేస్తే మాత్రం అడ్డుకోవడం ఎంతవరకు సబబు అనే ప్రశ్నను లేవనెత్తుతూ సుమారు 80 ఎద్దుల బండ్లతో గాంధీ చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు.

# గొప్ప మనసు చాటుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

### - చేయూత అనాధాశ్రమానికి రూ .6 లక్షల విలువగల వాహన వితరణ





**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. చిట్యాల చేయూత అనాధాశ్రమానికి తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు సాయి రెడ్డి-వెంకటమ్మల జ్ఞాపకార్థం రూ. 6 లక్షల విలువ గల వాహనాన్ని అందించారు. కన్నతల్లిదండ్రులను సరిగా చూసుకొని ఈరోజుల్లో తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆశ్రమానికి వాహనాన్ని అందించి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి తన గొప్ప మనసును చాటుకున్నారని చేయూత అనాధాశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి వాపోయారు.చేయూత అనాధాశ్రమం నుంచి గ్రామాలలోని అనాధ వృద్ధులకు భోజనాన్ని అందించేందుకు ఈ వాహనాన్ని ఉపయోగించినట్లు నిర్వాహకుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు.మానవత్వం గల ఇలాంటి గొప్ప నాయకులు కలకాలం ప్రజాసేవలోనే ఉండాలని వారు ఆకాంక్షించారు.కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, చిన్నమందడి మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, అంకుర్ వెంకటరెడ్డి, ఆర్యభవన్ శ్రీనివాస్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారికి ఆదిత్య కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, లక్కాకుల సతీష్, సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# దళిత రాజశేఖర్ ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### - కేవీ పీ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమయ్య



**పాలమూరు సూర్య న్యూస్:** దళిత రాజశేఖర్ ను కిడ్నాప్ చేసి దారుణంగా హత్య చేసిన నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కురుమయ్య డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు చంద్రశేఖర్, అదే గ్రామంలో ఆధిపత్య కులానికి చెందిన భవానిని ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయాన్ని సహించని భవాని తండ్రి కావలి వెంకటేష్ రాజశేఖర్ ను అన్న కిడ్నాప్ చేసి కిరోసిన్ పోసి తగలబెట్టడం అత్యంత దుర్మార్గమన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రాజశేఖర్ భార్య వాని, అక్క మాధవి, అన్న శివప్రసాద్ తో కలిసి మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. నిందితులను అరెస్టు చేసేవరకు ధైర్యంగా నిలబడాలని చెప్పారు. నిందితుడు కావలి వెంకటేష్తో పాటు హత్యకు సహకరించిన వారందరిని అరెస్టు చేసి 3(2)వీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజశేఖర్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ప్రేమించి పెళ్లి చేసుకున్న భవాని, చంద్రశేఖర్లకు రక్షణ కల్పించాలన్నారు. బాధితులతో కలిసి మాట్లాడిన వారిలో, భాస్కర్, విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకుడు కృష్ణ పాల్గొన్నారు.

## పల్స్ హాస్పిటల్ ను సందర్శించిన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వనపర్తి కొత్త బస్టాండ్ వెనకాల ఇటీవల నూతనంగా నిర్మించిన పల్స్ ఆసుపత్రిని ఆదివారం వనపర్తి శాసనసభ్యులు.తూడి మేఘారెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా వైద్యులు శ్రీనివాసులుతో ఆస్పత్రి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.వైద్యవృత్తి చాలా గొప్పదని వైద్యాన్ని వ్యాపారంగా చూడకుండా నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకుడు రహీం,ఆసుపత్రి వర్గాలు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన పిల్లలకు కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలో కరాటేలో ప్రతిభ కనబరిచిన పిల్లలకు కలర్ బెల్టు ప్రమోషన్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. తెలంగాణ స్టేట్ సెక్రటరీ శ్రీహరి మాస్టర్ ఆధ్వర్యంలో ధరూర్ మండలంలోని చింతరేవుల పిల్లలు కూడా పాల్గొనడం జరిగింది. అందులో 15 మంది పిల్లల్ని ప్రమోషన్ టెస్ట్ ఇవ్వడం జరిగింది ఇందులో సీనియర్ కోచేస్ రవి మారుతి రామాంజనేయులు విష్ణు పాల్గొనడం జరిగింది ఇందులో ధరూర్ మండల మాస్టర్ రషీద్ చింతరేవుల కోచ్ సాజిద్ పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, ధర్మబిక్షంగౌడ్ విగ్రహ ఏర్పాటుకు విరాళాలు అందజేత



**చారకొండ, సూర్య న్యూస్:** మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మబిక్షంగౌడ్ విగ్రహాల ఏర్పాటుకు చారకొండ కు చెందిన మాజీ సర్పంచ్ సవారి జంగయ్యగౌడ్, రూ.20 వేలు, గౌడ సంఘం నాయకులు రౌతు ఆనంద్ గౌడ్ రూ. 25,110 పాపన్నగౌడ్, ధర్మబిక్షంగౌడ్ కమిటీ సభ్యులు కలగోని కిరణ్ గౌడ్, గుండె శివగౌడ్ లకు ఆదివారం అందజేశారు. త్వరలో మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, ధర్మబిక్షం గౌడ్ విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో చారకొండ సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్, గౌడ సంఘం సభ్యులు సవారి శ్రీనుగౌడ్, కలగోని నారయ్యగౌడ్, రౌతు సైదులుగౌడ్, ఆర్జునయ్య గౌడ్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఏఐపిసి అధ్యక్షుడు ఆదిత్య రెడ్డి



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఆటో లక్ష్మణ్ తండ్రి బాలయ్య మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అంద చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా దేవన్న యాదవ్ యాదయ్య జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమ్మద్ మియా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగర్జున వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా వనపర్తి మండలం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు చరణ్ రాజ్ ఎత్తం రవి పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులున్నారు.

# వైభవంగా అంజన్న విగ్రహ ప్రతిష్ఠ




**కోడేరు, సూర్య న్యూస్ :** మండలం లోని రాజాపూర్ గ్రామ శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం ఉదయము గణపతి ఇంద్ర దిగ్పాలకుల పూజ,కూర్మండం, ఆంజనేయ హెూమం, యంత్రస్థాపణ, అభిషేకం,ప్రత్యేక పూజలు అర్చకులు సుమలత భాస్కరశర్మ, సంతోష్ భరద్వాజ్ పూజలు నిర్వహించి శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం మంగళహారతితో స్వామివారికి తమలపాకు,నిమ్మ కాయ,పూలమాలతో అలంకరించి నైవేద్యం సమర్పించారు.భక్తులు పంతులు కుర్వ నాగేంద్రం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలతో కోలాహెూలంగా ఆలయ ప్రాంగణంలో జైశ్రీరామ్, జై హనుమాన్,గోవింద నామస్మరణతో మారు మ్రోగింది.చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులు కొబ్బరికాయలు కొట్టి,మొక్కులు తీర్చుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో చీమర్ల ప్రభాకర్ రెడ్డి,మన్నె గోవర్ధన్ రెడ్డి,చీకిరాల పట్టాభి,మన్నెవెంకటరెడ్డి,జైపాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి,బి. తిరుపతిరెడ్డి,రఘునాథ్ రెడ్డి,ఆర్.రాముడు, మాజీ ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ప్లంబర్లు యూనియన్ గా ఏర్పడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలో ధరూరు,కేటి దొడ్డి మండలాల ప్లంబర్ల యూనియన్ మీటింగ్ సమావేశం జరిగింది. సమావేశానికి గద్వాల ప్లంబర్ల యూనియన్ సంఘం ప్రతినిధి ఆసిఫ్ ,గౌస్ తదితరులు హాజరయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనియన్ గా ఏర్పడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో నిర్మాణ పనులు నాణ్యతతో కూడిన పనులు చేసి నిర్మాణదారుల మెప్పు పొందాలని సూచించారు. ప్లంబర్ లందరూ యూనియన్ లేబర్ కార్డు తీసుకోవాలని సూచించారు. అలాగే యూనియన్ నిబంధనల మేరకు నడుచుకోవాలని నిర్మాణ సమయంలో నిర్మాణదారులతో ఒప్పంద పత్రాలు చేసుకోవాలని సూచించారు. ప్రతినెల ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని సమస్యలపై చర్చించుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమావేశంలో ఆయా గ్రామాలకు చెందిన ప్లంబర్లు పాల్గొన్నారు.

# గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు.

## - జిల్లా ఎస్పీడాక్టర్.వినీత్




**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగాచేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు. మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయని మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు.సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదు అని ఎస్పీ తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలన్నారు.

# ఆలిండియా కరాటే చాంపియన్ షిప్ లో కింగ్ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ



**మహబూబ్నగర్ సూర్య ప్రతినిధి :** హైదరాబాద్ లో ఆదివారం జరిగిన ప్రెసిడెంట్ కప్ ఆలిండియా ఓపెన్ కరాటే చాంపియన్షిప్ లో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటే డూ ఇండియా విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్ జహంగీర్ పాష ఖాద్రీ తెలిపారు. ఈ పోటీల్లో సాబేర్ పాష (బ్రౌన్ బెల్టు) బంగారు పతకం, హఫ్స బేగం బంగారు పతకం, ఆయేషా బేగం బంగారు పతకం, సయ్యద్ జల్ఫికర్ (ఆరెంజ్ బెల్టు) బంగారు పతకం, మహ్మద్ ఖాసీం (ఎల్లో బెల్లు) బంగారు పతకం ఎండి.బిలాల్ (ఆరెంజ్ బెల్టు) బంగారు పతకం, మహ్మద్ అబు బకర్ (వైట్ బెల్ట్) బంగారు పతకం, ఖాజా అజీజ్ అహ్మద్ ( బ్లూ బెల్ట్) రజత పతకం , ఖాజా అజీజ్ అహ్మద్ ( బ్లూ బెల్టు) రజత పతకం గుల్ ఫిషా (ఆరెంజ్ బెల్టు ) రజత పతకాలు పొందినట్లు తెలిపారు. ఈ విద్యార్థులు గత కొన్నేళ్ల నుంచి జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ రోడ్ స్కూల్ ఆవరణలో ప్రత్యేక కరాటే శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పతకాలు సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హీరో సుమన్ ఇతర కలాటే మాస్టర్లు పాల్గొన్నారు.

# ఘనంగా కామాక్షి బ్రాహ్మణ సంఘ కార్తీక వన సమారాధన

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నిజాంపేట్ కామాక్షి బ్రాహ్మణ సంఘం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిజాంపేట రోడ్డులోని శ్రీనివాసనగర్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. తొలుత గణపతి పూజ, పుణ్యాహవాచనం, అభిశేకాలను వేద పండితులు వేదోక్తంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు ఎన్‌వీఎల్ నర్సింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత గర్నిపూడి రాధాకృష్ణ మూర్తి, సినీ ప్రముఖులు సుబ్బరాయశర్మ, అలూరు గాయత్రీ, ఇతర ప్రముఖులు వారణాసి రమావివేకానంద, పార్వతి పారుపూడి , డాక్టర్ పోదూరి శ్రీనివాస్రావు, డాక్టర్ మారేపల్లి భువనేశ్వరిలు పాల్గొని ప్రసంగించారు. సనాతన ధర్మాలను, సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉన్నదన్నారు. రోజువారీ ఆచార సంప్రదాయాలను పాటిస్తూ భావితరాలకు అందించాలని వారు పిలుపునిచ్చారు.

# కాపాడవలసిన వారే కబ్జా చేస్తే ఎవరికి చెప్పుకోవాలి?

- మూసీ నదిలో మట్టి కుప్పలు బండరాలు వేసి నదినే పూడ్చి వేస్తున్న ఆర్మీ అధికారులు
- మూసీ నదిలో మట్టి పోస్తే తమ ప్రాంతం పూర్తిగా మునిగిపోతుందని ఆందోళన చెందుతున్న పరీవాహక ప్రాంత ప్రజలు







గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 16)ఒక ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం మూసి ప్రక్షాళన పేరిట మూసి పరివాహ ప్రాంతాలలోని నివాసాలలో తొలగిస్తుంటే! మరో ప్రక్క ఆర్మీ అధికారులు మూసీ నదిలో మట్టి కుప్పలు పోసి కబ్జా చేస్తున్నారు.గండిపేట్ నుండి బాపు ఘాట్ వరకు మూసి నది సుందరీకరణ పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న తరుణంలో. అభివృద్ధి పనులకు విరుద్ధంగా గండిపేట్ మండల పరిధిలోని మంచిరేవుల నుండి హైదర్ షాకోట్ వరకు రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న మూసి పరివాహక ప్రాంతాన్ని. ఆర్మీ అధికారులు వందలాది లారీల మట్టి దండరాలతో మూసీ నదిని పూడ్చి వేస్తున్నారు. దీని కారణంగా మూసీ నది విస్తీర్ణం తగ్గిపోవడంతో . మూసీ నది అటు ప్రక్క పరివాహక ప్రాంతంలో నది లో ప్రవహించే నీరు ఇళ్లల్లోకి చేరుతుంది. పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు ఆర్మీ అధికారులు చేస్తున్న పనికి ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మూసీ నది లో అక్రమంగా మట్టిబండలు వేయడం వలన సహజ ప్రవాహానికి ప్రమాదం వాటిల్లుతుందన్నారు. ముసినదిలో భారీ బండారాలు ఎర్రమట్టి నిర్మాణ వ్యర్థాలను వందల కొద్ది లారీలతో వేస్తున్నారని తెలిపారు. దీని కారణంగా పరివాహక ప్రాంతాల్లోకి వరద ముప్పు పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ నది సహాజ సిద్ధమైన ప్రవాహానికి ముప్పు వాటిల్లనున్నతన్ని హెచ్చరించారు. సమాజంలో ఎవరైనా సరే పర్యావరణ చట్టాలు. ఇరిగేషన్ నిబంధనలు లోబడే కార్యక్రమాలు చేపట్టాలని. ముఖ్యంగా నదులను జలాశయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని ఉద్ఘాటించారు. కానీ వాటికి విరుద్ధంగా సైనిక అధికారులు వ్యవహరించడం సరైనది కాదని సూచించారు.త్వరలోనే మూసి పరివాహక ప్రాంత ప్రజలందరూ కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారుల దృష్టి సారించి మూసీ నదిని కాపాడాలని లేనిపక్షంలో పర్యావరణానికి పెను ప్రమాదం వాటిల్లనున్నది అని హెచ్చరించారు.

## ధర్మానికి ప్రచారం కాదు.. ఆచారం ముఖ్యం

-ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 16): ధర్మంతో పోరాడే ప్రతీ ఒక్కరితో భగవంతుడు ఎల్లప్పుడు ఉంటాడని, ధర్మం బాగుండాలంటే ప్రచారం ముఖ్యం కాదని, ఆచారం ముఖ్యమని ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు అన్నారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని కేఎస్వీ ఫంక్షన్ హాల్ లో ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రవచనాలు చెప్పారు. ప్రతీ ఒక్కరిలో మార్పు రావాలని, మార్పుతోనే దేశం బాగుపడుతుందని అన్నారు. అనంతరం దయానందగిరి స్వామి ప్రజలను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మల్కాజ్ గిరి ఆర్యవైశ్య సంఘం సేవలు వెలకట్టలేనివి డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 16) : సామాజిక సేవ కార్యక్రమాలలో హైదరాబాద్ లోని మల్కాజ్ గిరి ఆర్యవైశ్య సంఘం సేవలు వెలకట్టలేనివని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. ఆదివారం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మల్కాజ్ గిరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో త్రిపురమేశ్వర, వీరభద్ర స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ. మల్కాజ్ గిరి ఆర్యవైశ్య సంఘం విద్య, వైద్య పరంగా నిరుపేదలకు ఆదుకోవడంలో ముందు వరుసలో ఉందని అదేవిధంగా సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న పలు సామాజిక సేవలు వెలకట్టలేనివని ఆయన పేర్కొన్నారు. కేవలం ఆర్యవైశ్యులకే కాకుండా వివిధ సామాజిక వర్గాల వారికి సంఘం తోడ్పాటు అందిస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మల్కాజ్ గిరి అధ్యక్షుడు పాత శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి అల్లంపల్లి సురేష్ గుప్తా, ట్రెజరర్ డి వై ఎస్ గుప్తా, ఆనంద్, జ్ఞానేశ్వర్, మహిళా సంఘం అధ్యక్షురాలు గీతారాణి గుప్తా, కార్యదర్శి శారద గుప్తా, ట్రెజరర్ ఉమామహేశ్వర గుప్తా, నిర్మల గుప్తా, స్రవంతి గుప్తా తదితరు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 16) : ఆధ్యాత్మికత తో నే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని పూజారుల సమక్షంలో వేదమంత్రొచ్చనల మధ్య నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఎమ్మెల్యే దంపతులుప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు వెంకటరెడ్డి, రమణారెడ్డి, సురేందర్ రెడ్డి, మానయ్య, శ్రీనివాస్ రెడ్డి, విజయ్, జగన్, మల్లేష్, మహేష్, ప్రసాద్, కృష్ణ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాపుల ఐక్యతకు అద్దం కీసరలో వనభోజన మహోత్సవం

### వేలాది కుటుంబాలతో 26వ వార్షిక వేడుక వైభవం

కీసర, మేజర్ న్యూస్(నవంబర్,16): కాపు సమాజ ఐక్యతను చాటిచెప్పుతూ కీసర ఓఆర్ఆర్ సమీపంలో ఆదివారం నిర్వహించిన 26వ వనభోజన మహోత్సవం ఘనంగా సాగింది. ఉదయం నుంచే కుటుంబ సమేతంగా తరలివచ్చిన వేలాది మంది పాల్గొనడంతో వేడుక ఉత్సాహభరితంగా మారింది.

ముఖ్య అతిథిగా హాజరైన బొండాడ గ్రూప్ చైర్మన్ బొండాడ రాఘవేంద్ర రావు మాట్లాడుతూ,. కాపులు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో పరస్పర సహకారంతో మరింతగా ఎదగాలని సూచించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న రాచ కొండ అదనపు డీసీపీ వెంకటరమణ కూడా సమాజ ఏకతే బలం అని వ్యాఖ్యానించారు. పిల్లల ఆటపాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకకు మరింత రసను జోడించాయి. కాపు పెద్దలను ఘనంగా సన్మానించి గౌరవం తెలిపారు. రెండు దశాబ్దాలకుపైగా కాపు కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ వనభోజనాలు నిరంతరాయంగా సాగుతున్నాయంటే, సమాజం ఐక్యత ఎంత బలంగా ఉందో అర్థమవుతుందని పలువురు నేతలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ అధ్యక్షుడు జీ.వీ.ఎన్. రావు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగు, మాజీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, రెడ్డి శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శులు కొత్తపల్లి రాంబాబు, పులి సత్యనారాయణ, దాసరి ప్రసాద్, కొల్లా రామారావు, కోసూరు రామ్మోహన్‌రావు, నానాజీ, గాదం శివ, ఉంగరాల నాయుడు, దొడ్డ అచ్చిబాబు, కొండేటి బాలకృష్ణ, దాసరి జయరాం తదితరులు హాజరయ్యారు. అలాగే రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నాయకులు వేల్పుల శ్రీనివాస్, కీసర రామలింగేశ్వర స్వామి సంఘం అధ్యక్షుడు చిందం మహేందర్, కర్ర వెంకటేశ్వర్ రావు, పోతం చెట్టి వెంకటేశ్వర్లు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కేశంపేటలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు

కేశంపేట, మేజర్‌న్యూస్ (నవంబర్ 16): కేశంపేట మండల కేంద్రంలో నూతనంగా హై మాస్ట్ లైట్ల ఏర్పాటుకు 2.50 లక్షల రూపాయలు మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ మంజూరు చేసినట్లు జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి మల్తుంకార్ శివాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హై మాస్ట్ లైట్లను తొందరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిధుల మంజూరి చేసిన ఎంపి అరుణకు మండల బీజేపీ నాయకులు, కేశంపేట గ్రామ ప్రజల తరపున శివాజీ కృతజ్ఞతలు తెలిపారు.



# నేటి నుండి సీసీఐ పత్తి కొనుగోలు తూకాలు నిలిపివేత

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 16)ః భారత పత్తి సంస్థ (సీసీఐ)వారు పత్తి జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు విషయంలో విధించిన నిబందనలను సడలించే వరకు ఈ నెల 17 నుండి పెద్దేముల్ మండలంలో సీసీఐ ద్వార పత్తి కొనుగోలు నిలిపి వేయడం జరుగుతుందని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ముక్రంఖాన్ అదివారం ఓ ప్రకటనలో తెలిపారు.కావుల కోటపల్లి వ్యవసాయ మార్కెట్ పరిదిలోని పత్తి రైతు లందరు ఇట్టి విషయం గమనించి సోమవారం నుండి జిన్నింగ్ మిల్లులకు పత్తులను తీసుకరావద్దని తెలియచేశారు.సీసీఐకి పత్తి విక్రయాలు చేసే రైతులు తమ యొక్క స్లాట్ బుకింగ్ ఉన్నా జిన్నింగ్ మిల్లులకు తీసుకావద్దని రైతులను కోరారు.పత్తి కొనుగోళ్ల విషయంలో తదుపది ఆదేశాలు వచ్చె వరకు రైతులు పత్తిని అమ్మకానికి తీసుకరావద్దన్నారు.



# యథేచ్ఛగా దళారుల దందా

## తేమ పేరుతో కొర్రీలు..గత్యంతరం లేక ప్రైవేట్‌లో విక్రయాలు



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 16): పత్తి సీజన్ వచ్చిందంటే చాలూ గ్రామాల్లో దళారుల దందా జోరుగా కొనసాగుతుంది. పత్తికి ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ కొంత మందికి మాత్రమే లభించగా మిగతా రైతులు ప్రైవేట్‌లో తక్కువ ధరకు విక్రయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఎండనక, వాననక ఆరు గాలం కష్టించి పండించిన పత్తి రైతులకు చివరికి కన్నీళ్లే మిగులిస్తుంది. ప్రతీ సంవత్సరం ఏదో విధంగా రైతులు నష్టపోతూనే ఉన్నారు. సీసీఐ (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) తేమ పేరుతో కొర్రీలు పెట్టడంతో గత్యంతరం లేక రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. పత్తి తీతకు కూలీల ఖర్చు, సాగుకు తెచ్చిన అప్పులు చెల్లించాల్సి ఉండటంతో పత్తిని నిల్వ చేసుకోలేక ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**దిగుబడి అంతంత మాత్రమే**

పత్తి పంట సాగుకు ఎకరాకు రూ.40వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతులు చెబుతున్నారు. ఎకరాకు 10 నుంచి 15 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా అకాల వర్షాలతో పంట దెబ్బతినడంతో 8 క్వింటాళ్లు కూడా దిగుబడి రాకపోవడంతో పెట్టుబడి రాని పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. కూలీలకు డబ్బులు చెల్లించాల్సి ఉండటంతో చేతికొచ్చిన పంటను తక్కువ ధరకు విక్రయించుకోవాల్సి వస్తుందని చెబుతున్నారు. ఇటీవలే కొడంగల్ మండలంలో పత్తి కొనుగోలుకు సీసీఐ అధికారులు ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

**'ప్రైవేట్'లో పత్తి కొనుగోలు**

కొడంగల్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ప్రైవేట్ వ్యాపారులు యథేచ్ఛగా పత్తి కొనుగోళ్లు చేస్తున్నారు. అధికారులు గుర్తించి ప్రైవేట్ దందాను అరికట్టాల్సిన అవసరం ఉంది. సీసీఐ అధికారులు 8 నుంచి 12 శాతం తేమ ఉంటేనే మార్కెట్‌లో పత్తిని కొనుగోలు చేయడంతో ప్రైవేట్ వ్యాపారులు రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. మద్దతు ధర క్వింటాలుకు రూ.8,100 ఉండగా.. ప్రైవేట్‌లో క్వింటాలు రూ.6,500 నుంచి రూ.7,100 వరకు కొనుగోలు చేస్తున్నారు. వర్షాల కారణంగా పత్తి దిగుబడి, నాణ్యత తగ్గిపోవడంతో ప్రభుత్వం సీసీఐ నిబంధనలను సడలించి కొర్రీలు లేకుండా మద్దతు ధరతో పత్తిని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# ఎంపిడీవోలకు వాహన సదుపాయం కల్పించాలి

- పెండింగ్‌లో ఉన్న వాహన బిల్లులను వెంటనే విడుదల చేయాలి
- అర్హులైన ఎంపిడీవోలకు డీపీసీ ద్వారా డిప్యూటీ సీఈవోలుగా ప్రమోషన్ కల్పించాలి
- ఎంపిడీవోల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మావతి



మాట్లాడుతున్న ఎంపిడీవోల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మావతి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 16) : ప్రభుత్వాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్న ఎంపిడీవోలకు వాహన సదుపాయం కల్పించాలని ఎంపిడీవోల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మావతి డిమాండ్ చేశారు. తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని టీజీవో భవన్‌లో ఆదివారం నిర్వహించారు. రాష్ట్ర సంఘం బాధ్యులు, జిల్లా అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు హాజరై పలు అంశాలను ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఎంపిడీవోలకు వాహన సదుపాయం లేనందున ఇబ్బందులు పడుతున్నట్లు, పెండింగ్‌లో ఉన్న వాహన బిల్లులను వెంటనే విడుదల చేయాలని తీర్మాణించారు. అర్హులైన ఎంపిడీవోలకు డీపీసీ ద్వారా డిప్యూటీ సీఈవోలుగా ప్రమోషన్ కల్పించాలని కోరారు. సర్పంచ్, ఎంపిటీసీ ఎన్నికల నోటిఫికేషన్ ఏకకాలంలో విడుదల చేయడం వల్ల ఎన్నికల నిర్వహణ ఇబ్బందిగా మారిందని, ఒక ఎన్నిక తర్వాత మరో ఎన్నిక నిర్వహించాలని, కనీసం సర్పంచ్, ఎంపిటీసీ ఎన్నికలు 15 రోజులు సమయాన్ని ఇవ్వాలని కోరారు. మండల పరిషత్ నిర్వహణ కోసం నిధులు విడుదల చేయాలని, తలసరి గ్రాంట్, సినరేజ్ చార్జీలు, స్టాంప్ డ్యూటీ విడుదల చేయాలని సమావేశంలో తీర్మాణించారు. ఈ సమావేశంలో ఎంపిడీవోల సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం. మోహన్, అసోసియేట్ అధ్యక్షుడు గంగుల సంతోష్‌కుమార్, రాష్ట్ర బాధ్యులు చిరంజీవి, శ్రీనివాస్, కె. రామకృష్ణ, యాదగిరి, రాజేశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, ఆర్. రామకృష్ణ, కథలప్ప, విజయ్, వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రతి లబ్దిదారునికి పథకాలు

**-ఎమ్మెల్యే కాలె యాదయ్య**





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 16)ః ప్రజాప్రభుత్వంలో ప్రతి లబ్దిదారునికి పథకాలు అందుతాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండలం తల్లారం గ్రామంలో బొర్ర స్వాతి, బందయ్యకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడంతో ఆదివారం ఎమ్మెల్యే కాలె యాదయ్య ఇళ్లు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పేద ప్రజల సొంతింటి కల ప్రజాప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందన్నారు. నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఒక భరోసా అని, మనకంట సొంతిల్లు ఉంటే ఆ నీడన కారం, రొట్టె తిన్నా కూడా తృప్తిగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగలి పాండు, మాజీ సర్పంచులు దావల్గారి గోపాల్‌రెడ్డి, ఎండీ జహంగీర్, పడాల ప్రభాకర్, సోషల్ మీడియా ఇంచార్జ్ తల్లారం మాణిక్యం, నాయకులు బి.రమేష్, ఎం.సురేష్, అజూస్ ఖాన్, బి.నర్సింలు, బి.శ్రీనివాస్,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా అలోసియస్ డిసౌజా పుట్టిన రోజు వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 16) ః బంజారాహిల్స్‌లో బిఆర్ఎస్ పార్టీ సభ్యులు అలోసియస్ డిసౌజా జన్మదినం సందర్భంగా జేమ్స్, బాలాజీ, శ్రీనివాస్ రెడ్డి, శివ పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్ పి ఆధ్వర్యంలో 23 వ తేది జిల్లాస్థాయి భగవద్గీత శ్లోకల పోటీలు



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గీతా జయంతిని పురస్కరించుకొని భగవద్గీత శ్లోకాలు పోటీల్లో ఆదివారం జిల్లాలో అన్ని మండల స్థాయిలో పోటీలు నిర్వహించారు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 23వ తేదీన జిల్లా స్థాయి పోటీలు అనంతరం బహుమతులు పంపిణి చేస్తామని జిల్లా కార్యదర్శి కన్నా శివకుమార్, తెలిపారు. ఈ కార్యక్రమంలో కడదాసు ప్రవీణ్, రాజశేఖర్, కృష్ణారెడ్డి, రవీందర్, వెంకట్ రాములు, దత్తు చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలి. - చైర్మన్



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల పిఎసిఎస్ ద్వారా వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. పిఎసిఎస్ పరిధిలోని ఆరేపల్లి ,కతేపల్లి ,తూంపల్లి ,వీరరాఘపురం, రేచింతల గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు తమ వరి ధాన్యాన్ని అమ్ముటకు 14% తేమశాతం కలిగి ఉండాలని, వరి సన్న రకానికి ధర 2,389, దొడ్డు రకానికి 2,369 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ధాన్యం అమ్మే రైతులు భూమి పాసుబుక్కు ,ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంటు జిరాక్స్, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ధ్రువీకరణ పత్రము సమర్పించాలని తెలిపారు.

## సొమ్మొకడిది సోకు మరొకరిది

### రేషన్ షాపులలో ఇచ్చే బాస్తాలపై ప్రధాని ఫోటో పెట్టాలి

### ప్రజాధనంతో కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ట ప్రచారం

### బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ






**నారాయణపేట జిల్లా జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఉచితంగా గరిబ్ అన్నా అంత్యోదయ యోజన ద్వారా ప్రతి రేషన్ కార్డులో ప్రతి ఒక్కరికీ 5 కిలోల బియ్యం పంపిణీ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం తామే ఇస్తున్నట్లు బాస్తాలపై సి ఎం,మంత్రి,మాజీ ప్రధాని ఇందిరగాంధీ ఫోటోలు ముద్రించి దుష్ట ప్రచారం సాగిస్తున్నదని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో తీవ్రంగా ఆక్షేపించారు.సొమ్ము ఒకరిది సోకు ఒకరిదిగా వ్యవహరిస్తున్నదని అన్నారు.కరోనా కాలం నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తూ పేదల ఆకలి తీరుస్తున్నారని అన్నారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం తామే ఇస్తున్నట్లు బస్తాలు పంపిణీ చేస్తూ డంబాచారం చేస్తున్నదని విమర్శించారు. అంతే కాకుండా బియ్యం ఉచితంగా ఇస్తున్న ప్రధాని నరేంద్రమోడీ ఫోటో పెట్టకపోవడం దారుణమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ బస్తాలు పంపిణీ చేస్తూ ఇప్పటి నుంచే ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ దుష్ట ప్రచారం పై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు.అభివృద్ధి మరిచి గ్యారెంటీలు మరిచి బాస్తాలపై సిగ్గు లేకుండా ఆరు గ్యారెంటీ లను ముద్రించిన ఈ ప్రభుత్వానికి ప్రజలే రానున్న స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు.

## నేటి నుంచి పత్తి కొనుగోలు నిరవదిక బంద్

**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** ఉమ్మడి పాలమూరు జిల్లా లో ఈ నెల 17 నుంచి పత్తి కొనుగోలు బంద్ పాటిస్తున్నట్లు అసోసియేషన్ ఉమ్మడి,పాలమూరు,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పోతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.సి సి ఐ సి ఎండి,ఇతర అధికారులతో జరిగిన చర్చలు సఫలం కాకపోవడంతో ఈ నెల 17 నుంచి నిరవధిక సమ్మె బంద్ కొనసాగుతుందని తెలిపారు ఈ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కోరారు.

# ఎంపీ డీకే అరుణకు కేంద్రం కీలక బాధ్యతలు: బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు 2025 జాయింట్ పార్లమెంటరి కమిటీ సభ్యురాలిగా మహబూబ్ నగర్ ఎంపీ డి కేఅరుణమ్మ ను నియమించినందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ కి అభినందనలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు.వక్ఫ్ బోర్డు కమిటీలో కీలక పాత్ర పోషించిన జేజమ్మకు మరోసారి కేంద్రం కీలక బాధ్యతలు అప్పగించిందనీ ఆయన అన్నారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముఖ్య ఉద్దేశాలు తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు సహా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు 30 రోజులు కస్టడీలో నిర్బంధం ఉన్నచో.. ఆ పదవుల నుండి తొలగించే నిబంధనలను ఈ బిల్లులు ప్రతిపాదిస్తాయని తెలిపారు. జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు 2025,. యూనియన్ టెరిటోరియస్ (సవరణ) బిల్లు 2025 వంటి మూడు కీలక బిల్లులను పరిశీలించనుంది అని అన్నారు.- అంతకుముందు (వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు) 2024 పై జాయింట్ పార్లమెంటరీ కమిటీలో సభ్యురాలిగా పనిచేసి ఆ బిల్లు పాస్ అవడంలో కూడా జె పి సి సభ్యురాలిగా అరుణమ్మ కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. తాజాగా ఈ భారత రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు 2025 జెపిసి సభ్యురాలిగా నియమితులైన అరుణమ్మకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. దేశ చట్టాల రూపకల్పనలో పాలమూరు పార్లమెంట్ ఎంపీకి ప్రతినిధిత్వం కల్పించడం గర్వించదగ్గ విషయం అని అన్నారు .ఇది తెలంగాణ ప్రజలకు గర్వకారణం గా తెలిపారు. అరుణమ్మ పనితీరు, ఆమె సీనియారిటికి ఇది సముచితమైన గౌరవమని కితాబునిచ్చిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని శ్రీ.నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు.



## సమైక్య ద్వారా వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు: ఏపీఎం



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలం మహిళా సమైక్య ద్వారా ఆరు కేంద్రాలలో వరి కొనుగోలు చేస్తున్నట్లు ఏపీఎం పారిజాత తెలిపారు. మండల పరిధిలో పిన్నంచర్ల, మూలమల్ల ,జూరాల ,గుంటిపల్లి, కతే పల్లి ,గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహణ కొనసాగుతున్నట్లు ఆమె తెలిపారు. వరి సన్నారకానికి 14 తేమశాతం ఉండాలని, క్వింటాలుకు సన్న రకం ధర 2,389 ,దొడ్డు రకానికి 2,369 రూపాయలు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఇదివరకు 3,593 బ్యాగులు,1,437 క్వింటాళ్ల వడ్లను కొనుగోలు చేసినట్లు ఆమె తెలిపారు . వరి ధాన్యం అమ్మే రైతులు భూమి పాసుబుక్కు, ఆధార్ కార్డు ,బ్యాంకు అకౌంట్ జిరాక్స్, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ధ్రువీకరణ పత్రం తీసుకొని రావాలని సూచించారు.

## బీసీ హక్కుల పోరాటానికి జడ్చర్ల ఎమ్మెల్యే సంతకం ద్వారా సంఘీభావం బీసీ వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోంది. - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల సూర్య న్యూస్:** జడ్చర్ల కేంద్రంలో బీసీ జాగృతి సేన మరియు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక న్యాయ ధర్మదీక్ష కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఆదివారం ఉదయం జడ్చర్ల పట్టణంలో బీసీ హక్కుల కోసం చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సంతకం చేసి తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "బీసీ వర్గాల సామాజిక న్యాయం కోసం చేపట్టిన ఈ ధర్మదీక్ష ఎంతో సముచితమైనదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీసీలకు సమాన అవకాశాలు, న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుదల, ప్రభుత్వంలో సముచిత భాగస్వామ్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీసీ జాగృతి సేన-బీసీ జేఏసీ చేస్తున్న అవగాహన కార్యక్రమాలు సమాజ అభివృద్ధికి దోహదం చేస్తాయి" అని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి



వర్గానికి న్యాయం జరుగేలా కృషి చేస్తామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు, జాగృతి సేన ప్రతినిధులు, యువకులు, కాంగ్రెస్ నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## మార్కెట్ కు 14,485 మొక్కజొన్న బస్తాలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు భారీగా మొక్కజొన్న ధాన్యం రావడం జరిగింది.ఆదివారం ఒక్కరోజే మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి భారీగా రైతులు14,485మొక్కజొన్న బస్తాలను(7,243 క్వింటాలు)తీసుకురావడం జరిగింది.మొక్కజొన్న ధాన్యం క్వింటాకు గరిష్టంగా రూ.2,034ధర లభించినట్లు,క్వింటాకు కనిష్టంగా రూ.1,501ధర,మధ్య రకానికి క్వింటాకు రూ.1,767ధర పలికినట్లు,వరి హంస 567బస్తాలు రాగా,గరిష్టంగా క్వింటాకు రూ.2,930ధర లభించగా,వరి ఆర్ఎన్ఆర్1,648బస్తాలు రాగా,క్వింటాకు గరిష్టంగా రూ.2,552ధర లభించినట్లు మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా :
వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, కొత్తకోట రూరల్ పాన్‌గల్, ఖిల్లఘణపురం, వీపనగండ్ల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9959592912